ప్రకాశం జిల్లా తేదీ:22.02.2025

**ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ గారి ఆదేశాలతో గ్రామాలలో పోలీసుల పల్లెనిద్రలు**

**పల్లెనిద్రల ద్వారా గ్రామాల్లోని సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టిన ప్రకాశం జిల్లా పోలీసులు**

**గ్రామాల్లోని తాజా పరిస్థితులు తెలుసుకుని సమస్యలను పరిష్కరించేలా చర్యలు**

జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు పోలీసు అధికారులు జిల్లాలోని గ్రామాలలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులతో మాట్లాడి తాజా పరిస్థితులపై ఆరా తీశారు.

గ్రామాలలో స్థానికంగా ఉన్న ప్రజల యొక్క సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి, రోడ్డు భద్రతా నియమాల గురించి, హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు పోలీస్ అధికారులు అవగాహన కల్పించారు. స్థానికంగా ఉన్న సమస్యలను దృష్టికి తీసుకొని వస్తే వాటిని చట్ట పరిధిలో పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉన్న వారి గురించి సమాచారం తెలపాలని సూచించారు. చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు పోలీస్ శాఖకు అందించాలని కోరారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. సైబర్ నేరాలు జరుగుతున్న తీరును గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకువచ్చే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని

వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, ఇటీవల జరిగిన అనేక రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు హెల్మెట్ లేని కారణంగా మృత్యువాత పడుతున్నారన్నారు. హెల్మెట్ ధరిస్తే తల మెడ భాగాలకు రక్షణ కల్పిస్తుందన్నారు. తద్వారా ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే *1930* కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.







